## రంజాన్ పర్వ దినాల సందర్భంగా ముస్లిం పేద మహిళలకు పురుషులకు చింతలపూడి జమాత్

### ఇస్లాం హింద్ తరుపునదుస్తుల పంపిణీ..



లింగపాలెం చింతలపూడి మార్చ్ 24 ప్రభాతవార్త.... ఉన్నవారితో పాటు ఆర్థికంగా వెనుకబడిన పేదలు కూడా కొత్త బట్టలు ధరించి పండుగ సంతోషంగా జరుపుకోవాలని జమాత్ ఇస్లాం హింద్ చింతలపూడి శాఖ గత 60 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం రంజాన్ నెలలో ముస్లిం సోదరుల నుండి సోదరుల నుండి చిత్రా దానం విరాళలు సేకరించి దాదాపు 150 మంది స్త్రీలకు చీర జాకెట్ 15 మంది పురుషులకు లుంగీ టవల్ అందించడం జరిగిందని అందులో భాగంగా ఈ సంవత్సరం చిత్ర విరాళాలు సేకరించి పేదలకు పంపిణీ చేయడం పట్ల జమాత్ ఇస్లాం హింద్ పట్టణ అధ్యక్షులు ఎండి అక్బర్ అలీ తెలిపారు ఈ కార్యక్రమంలో సహకరించిన ఐ వై ఎం యువకులకు దాతలకు జే ఐ హెచ్ కృతజ్ఞతలు తెలియజేస్తూ దాతలకు అల్లాహ్కు కూడా కృతజ్ఞతలు తెలియజేసినారు

## రాష్ట్ర బిజెపిలో కార్యకర్తల హవా ప్రారంభమైంది

### - పదవి కోసం ఎప్పుడు పైరవీలు చేయలేదు

భీమవరం మార్చి 24 ప్రభాతవార్త :సామాన్య కార్యకర్తను ఎంపీ గా కేంద్ర మంత్రిగా చేయటం ద్వారా రాష్ట్ర బిజెపిలో కార్యకర్తల హవా ప్రారంభమైందని, తనతోపాటు జిల్లాలోని ప్రతి బిజెపి కార్యకర్త కేంద్ర మంత్రే అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. తన విజయానికి అహర్నిశలు కష్టపడి పని చేస్తూ పార్టీ జెండా ను భుజాలపై మోసిన ప్రతి కార్యకర్తల కోసం విశ్రాంతి లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి పనిచేస్తానని అన్నారు. సేవ చేయాలి అంటే ప్రజాస్వామ్యంలో పదవి అతి ముఖ్యమని, రాజకీయాల్లో లక్ష్యం లేకుండా పని చేయడం అనవసరం అన్నారు. భారతీయ జనతా పార్టీలో పైరవీలకు విలువ లేదని, కులం, డబ్బు ప్రతిపాదన రాజకీయాలు బిజెపిలో సాధ్యం కాదన్నారు.

## చాట్రాయి మండలంలో ఎస్టీ హాస్టల్ మంజూరుకు ప్రతిపాదనలు

### - మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మాచారి



చాట్రాయి, మార్చి 24, ప్రభాతవార్త : చాట్రాయి మండలం పోతన పల్లి గ్రామంలో ఎస్టీ బాలికల వసతి గృహం ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపినట్లు మండల విద్యాశాఖ అధికారి వి.బ్రహ్మాచారి చెప్పారు. ఏలూరు జిల్లాలో వెనుకబడిన చాట్రాయి మండలంలో ఎస్టీ హాస్టల్ నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించడంతో దీనికి సంబంధించి స్థల సేకరణ చేసి పూర్తి ప్రతి పాదనలు పంపాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించడంతో పోతనపల్లి గ్రామంలోని ఆర్ఎస్ నెంబర్ 303/1బి లో భూమిని కేటాయించేందుకు తాహసిల్దార్ గీత నిర్ణయించారని చెప్పారు. హాస్టల్ నిర్మాణం కోసం ప్రభుత్వం 2.75 కోట్ల రూపాయలు నిధులు ఇప్పటికే కేటాయించినందున వసతి గృహం ఏర్పాటు దాదాపుకు ఖరారు అయినట్లు ఆయన వెల్లడించారు. మండలంలో మరియు చుట్టుపక్కల వివిధ ప్రాంతాలలో ఉన్న ఎస్టీ బాలికలకు ఈ వసతి గృహం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చే విద్యా సంవత్సరంలో వసతిగృహం ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

## విద్యుత్ స్తంభం తొలగించాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి



మొగల్తూరు మార్చి 24(ప్రభాతవార్త) మండల కేంద్రమైన మొగల్తూరు. ముత్యాలపల్లి నుండి పేరుపాలెం వెళ్లే రోడ్డులో ముత్యాలపల్లి మోడీ పంచాయతీ పరిధిలో రహదారి మధ్యలో ఉన్న కరెంటు స్తంభాన్ని తొలగించి రోడ్డు మార్జన్లో వెయ్యాలని దీనివలన ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ రహదారి పేరుపాలెం బీచ్ ను కలుపుతున్న ప్రధాని రహదారి కావడంతో ప్రతిరోజు అనేక వాహనములు వెళ్లడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగి ప్రమాదాలు జరుగుతున్నాయని దీనిని వెంటనే ప్రభుత్వం స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ కరెంటు స్తంభం తొలగించాలని స్థానికులు ప్రజలు వాహనదారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

## కొత్తపల్లిలో గ్రామంలో కొత్త మోటార్ను బిగించిన సర్పంచ్ గుర్రాల కృష్ణకుమారి సత్యనారాయణ..



లింగపాలెం మార్చ్ 24 ప్రభాతవార్త.... మండలం, కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న మంచి నీటి మోటర్ పూర్తిగా పాడైపోయి ఉండగా గ్రామస్తులు మంచినీళ్లకు ఇబ్బంది పడుతున్నారని కొత్త మోటర్ ను తీసుకొచ్చి బిగించి వాటర్ సప్లై చేసిన పంచాయతీ సర్పంచ్ గుర్రాల కృష్ణకుమారి సత్యనారాయణ పిరికి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు

## క్షయ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం

పోదూరు, మార్చి 24, ప్రభాత వార్త : ప్రజలందరూ క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని పోదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డి.సుప్రజ అన్నారు.ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవము సందర్భముగా పోదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవగాహన ర్యాలీ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమములో వైద్యాధికారిణి డాక్టర్ డి. సుప్రజ మాట్లాడుతూ జ్వరము, ఆకలి లేకపోవటం, రెండు వారాలు మించి దగ్గు, బరువు తగ్గటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వద్దకు వచ్చి కళ్లె పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వం మందులను పూర్తిగా ఉచితముగా అందచేస్తుందని తెలిపారు.



ఈ కార్యక్రమములో సూపర్ వైజర్ లు, ఏఎన్ఎం లు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్టేరులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

పెనుమంట్ర, మార్చి-24, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరులో కూటమి నేతలు 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ. 14 లక్షల 95 వేలతో డ్రైనులు, సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ తెలుగుదేశం అధ్యక్షుడు కోణాల శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు తేతల సోమిరెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వ హాయంలో గ్రామాలన్నీ అభివృద్ధితో కళకళలాడుతున్నాయన్నారు.



## శ్రీరామ జప యజ్ఞ పూర్ణాహుతి

అత్తిలి – మార్చి24 ( ప్రభాత వార్త ): అత్తిలి లో గల టీటీడీ కల్యాణ మండపంలో హైన్దవి ఆధ్వర్యంలో శ్రీరామ జప యజ్ఞ పూర్ణాహుతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సాధనాల శ్రీనివాస్ , నందూరి శ్రీనివాస్ , వాడపల్లి సూర్యతేజ ఆధ్వర్యంలో ఉదయం హోమం , సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం , హనుమంచాలీసా పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు. సభాకార్యక్రమం అనంతరం అన్న సమారాధన కార్యక్రమాలు జరిగాయి. శ్రీరామ జపయజ్ఞ ప్రసాదాన్ని పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో శివశక్తి అధ్యక్షుడు కరుణాకర సుగ్గుణ, తపనా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, కమలానంద భారతీ స్వామిజీ ,ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ ఎం. అనంత లక్ష్మి పాల్గొ న్నారు.తణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ కార్యక్రమంలో పాల్గొన్న



అతిధులను సత్కరించారు.మండల జనసేన అధ్యక్షుడు దాసం ప్రసాద్ కొరిపల్లి హరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాలు జరిగిన టీటీడీ కల్యాణమండపం ప్రాంగణం శ్రీ రామ నామ జపంతో మారుమ్రోగింది.

## క్షయ వ్యాధి నివారణ దినోత్సవం

అత్తిలి – మార్చి 24 ( ప్రభాత వార్త ):క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం సందర్భంగా అత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అవగాహన సదస్సు , ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి లక్షణాలు గా రెండు వారాలు మించి దగ్గు,ఆకలి తగ్గడం,బరువుతగ్గడం,దగ్గినప్పుడు కళ్లెలో రక్తం పడటం వంటి లక్షణాలు వున్నట్లయితే వెంటనే అత్తిలి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి పరీక్ష చేయించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ కె.నాగరాజు కోరారు. క్షయ వ్యాధి వున్నట్లయితే సరైన చికిత్స తీసుకున్నట్లయితే తొందరగా స్వస్థత చేకూరుతుందని అన్నారు. చక్కర వ్యాధిగ్రస్తులు.ఏయిడ్స్ వ్యాధిగ్రస్తులు కు క్షయ సోకే అవకాశాలు



ఎక్కువని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి నాగరాజు సి హెచ్ ఒ మురళి, హెల్త్ ఎడ్యుకేటర్. ప్రమీల రాణి , హెచ్ వి అమ్మాజీ, గని రాజు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మించాలని ప్రభుత్వానికి ప్రజలు విజ్ఞప్తి

మొగల్తూరు మార్చి 25(ప్రభాతవార్త) మండల కేంద్రమైన మొగల్తూరు. ముత్యాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కట్ట వారి మెరక వెళ్లే రహదారి 300 సంవత్సరాలు నుండి శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి జాతరను పురస్కరించుకొని అమ్మవారి నిలబెట్టిన తర్వాత ఈ రహదారి గుండా తీసుకుని వెళతారు మరియు నేషనల్ హైవే పై ముత్యాలపల్లి బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ జామ్ అయితే ఈ రహదారి గుండా ట్రాఫిక్ మళ్ళీ ఇస్తారు శ్రీ బండి ముత్యాలమ్మ తల్లి జాతర రోజున కూడా ట్రాఫిక్ ఈ రహదారి గుండా మళ్ళిస్తారు ఈ రహదారి 8 మీటర్లు వెడల్పు 400 మీటర్లు పొడవు సిసి రోడ్ మరియు డ్రైనేజ్ కూడా నిర్మించాలని ప్రభుత్వం దీనిని వెంటనే స్పందించి ఉన్నతాధికారితో మాట్లాడి రోడ్డు నిర్మించాలని ప్రజలు స్థానికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

## చిన్నంపేట పరిసర ప్రాంతాలలో పులి సంచారం

### -భయభ్రాంతులలో ప్రజలు

చాట్రాయి, మార్చి 24, ప్రభాతవార్త : మండలంలోని చిన్నంపేట పరిసర ప్రాంతాలలో పెద్దపులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలియజేస్తున్నారు. సోమవారం ఉదయం చిన్నంపేట కో-ఆపరేటివ్ ఫారం సమీపంలో ఉన్న తోటలలో కూలీలకు కనపడినట్లుగా చెప్తున్నారు. పులిని చూసి భయభ్రాంతులకు చెంది ప్రాణం గుప్పెట్లో పెట్టుకుని ఇంటికి చేరామని పలువురు తెలియజేస్తున్నారు. అంతేకాకుండా పర్వతాపురం నుండి పోతనపల్లి వెళ్లేదారిలో ఒక తోటలో కనబడినట్లుగా ప్రత్యక్ష సాక్షులు తెలియజేస్తున్నారు. పులి సంచార విషయం సోమవారం సాయంత్రానికి గ్రామంలో గుప్పుమనటంతో చిన్నంపేట చుట్టుపక్కల వాసులు భయంతో వణికి పోతున్నారు. తక్షణమే ఫారెస్ట్ అధికారులు రంగంలోకి దిగి పులి అడుగుజాడలను కనిపెట్టి పట్టుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. పోతనపల్లి అడవి ప్రాంతంలో సంచరించి ఇటు వచ్చిందేమో అని అనుమానం ప్రతి ఒక్కరూ వ్యక్తం చేస్తున్నారు.

**డిఆర్ఓ వివరణ**

ఈ విషయమై డిఆర్ఓ హరి గోపాల్ ను వివరణ కోరగా ఇప్పుడే గ్రామస్తుల నుండి సమాచారం తెలిసిందని కానీ ఎటువంటి ఫోటో కానీ తాను వాళ్లు గానీ చెప్పలేదని ఆ ప్రాంతంలో అటవీ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన చెప్పారు.

## ప్రధాన రహదారి పై ప్రమాదకర గుంతలు.



లింగపాలెం చింతలపూడి మార్చ్ 24 ప్రభాతవార్త.: చింతలపూడి నుండి సత్తుపల్లి వెళ్ళే ప్రధాన రహదారిలో పాత చింతలపూడి కోత మిషన్ (జాన్ డీర్ ట్రాక్టర్ షోరూమ్) వద్ద రోడ్డు మధ్యలో ఏర్పడిన భారీ గుంతలు వాహనదారులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి.రోడ్డు మధ్యలో ఏర్పడిన భారీ గుంతలు వాహనదారులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి మధ్యలో గుంతలు ఉండడంతో అటుగా వెళ్లే వాహనదారులు భయంభయంగా వెళ్ళే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో అయితే తమ కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయని, ఈ గుంతతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నామని నిత్యం అటుగా వెళ్లే వాహనదారులు చెబుతున్నారు. అదే సమయంలో రాత్రి వేళల్లో ఇక్కడ ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరిగినట్లు సమాచారం. అధికారులు దీనిపై దృష్టి పెట్టి గుంతలు పూడ్చుటకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుకుంటున్నారు.

## ఉద్యోగి దిక్సూచి సద్వినియోగం చేసుకోండి:కలెక్టర్ చదలవాడనాగరాణి

భీమవరం మార్చి 24 ప్రభాతవార్త : మార్చి 27న భీమవరంలో నిర్వహించనున్న ఉద్యోగ దిక్సూచి కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ మందిరమునందు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ రూపొందించిన ఉద్యోగ దిక్సూచి సమాచార గోడపత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతులకు మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా భీమవరం లో ఈ నెల 27న మెగా ఉద్యోగ దిక్సూచి (ప్లేస్మెంట్ డ్రైవ్ ను) కార్యక్రమాన్ని భీమవరం ఇండస్ట్రియల్ స్టేట్ లోని డాక్టర్ సిఎస్ఎన్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీ నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్లేస్మెంట్



డ్రైవ్ లో సుమారు 17 ప్రముఖ కంపెనీలతో పాటు మరికొన్ని ఇతర కంపెనీలలో సుమారు 700 పైగా ఉద్యోగఅవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగ దిక్సూచి అవకాశాల కోసం 18–35 సంవత్సరాల వయస్సు కల్గిన పురుష, మహిళా అభ్యర్థులు అర్హులని, కంపెనీల నియమాలను అనుసరించి ఎంపిక చేస్తారని, నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఈ నెల 30న తణుకులో శ్రీనివాస కళ్యాణోత్సవం

### వివరాలు వెల్లడించి తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ



తణుకు, మార్చి 24( ప్రభాత వార్త): శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పురస్కరించుకొని ఈనెల 30 ఆదివారం తణుకులో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తణుకులోని నరేంద్ర సెంటర్, జూబ్లీ బ్రిడ్జి వద్ద నూలి గ్రౌండ్స్లో సాయంత్రం 6 గంటల నుంచి 7.30 గంటల వరకు శ్రీ శ్రీనివాస కళ్యాణం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఉగాది పంచాంగ శ్రవణం జరుగుతుందన్నారు. కుటుంబ సపరివార సమేతంగా సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి కళ్యాణం తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. కల్యాణం పాసులు కోసం తణుకు ఎమ్మెల్యే కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు. సుమారు 3 వేల మంది వీక్షకులు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ వివరించారు.

## నూజివీడు పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం .

నూజివీడు,మార్చి 24: ప్రభాత వార్త :నూజివీడు పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. సోమవారం నూజివీడు పురపాలక సంఘ 2025-2026 బడ్జెట్ అంచనాలు ప్రతి పాధనల పై కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా నిలిపేందుకు అందరి సమయున్త కృషి ఎంతో అవసరమన్నారు.సుమారు రూ,51 కోట్లతో పొందుపర్చిన మొత్తం బడ్జెట్ పారదర్శంగా ప్రజలకు ఉపయోగ పడే విదంగా ఖర్చు పెడతామని, ప్రజల అవసరాలు సంక్షేమం ,అభివృద్ధికి,ప్రభుత్వంతో మాట్లాడి తమవంతు కృషి చేస్తానని,మరిన్ని నిధులు తెచ్చి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు, పట్టణ అభివృద్ధికి ఇప్పటికే రూ,30 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు మెరుగు పర్చామని అన్నారు,నూజివీడు మామిడి యార్డు అభివృద్ధికి రూ,30 కోట్లు వెచ్చించి మరింత అభివృద్ది చేస్తున్నట్లు



మంత్రి అన్నారు, సుమారు రూ,7 కోట్లతో త్వరలో తుక్కులూరు నుండి అన్నవరం బైపాసు రోడ్డు నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు,పట్టణంలో త్వరలో రూ,80 లక్షలతో స్టేడియం అభివృద్ధి చేస్తామన్నారు, ఎమ్, ఆర్, అప్పారావు కాలనీ రూ,50 లక్షలతో అభివృద్ధి చేస్తునట్లు మంత్రి తెలిపారు, పట్టణంలో ఇప్పటికే కృష్ణా శుద్ధ జలాలు నగర వాసులకు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు, నియోజక అభివృద్ధికి ఇప్పడికి వందల కోట్లు ఖర్చు చేశామని అన్నారు, రానున్న రోజుల్లో మరిన్ని ప్రభుత్వ నిధులతో నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని మంత్రి అన్నారు.

## గోదావరిలో పడి వ్యక్తి మృతి



పోదూరు, మార్చి-24, ప్రభాతవార్త: గోదావరిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పెనుగొండ మండలం సిద్ధాంతం గోదావరి వద్ద సోమవారం చోటుచేసుకుంది. పెనుగొండ ఎస్సై గంగాధర్ తెలిపిన వివరాలు ప్రకారం పెనుగొండ మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన బాలిశెట్టి సురేష్ బాబు (37) ఊరూరు తిరుగుతూ పాత ఇనుము వ్యాపారం చేస్తుంటాడు. అయితే సురేష్ బాబు తన బాబాయి సూరిబాబుతో కలిసి పాత ఇనుము కొనుటకు సిద్ధాంతం వైపు వెళ్ళగా, సిద్ధాంతం కొత్త బ్రిడ్జి గోదావరి లంక దిబ్బల వద్ద మలవిసర్జనకు వెళ్లి కడుక్కునే సమయంలో గోదావరిలో పడిపోయాడు. మృతుడు సురేష్ బాబు మృతదేహాన్ని జాలర్ల సహాయంతో పోలీసులు వెలికి తీశారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పెనుగొండ పోలీసులు తెలిపారు.

## పంజా రవిబాబుకు ఉత్తమ సేవా అవార్డు

తణుకు, మార్చి 24 (ప్రభాతవార్త) :తణుకు టీబీ యూనిట్ సీనియర్ ల్యాబ్ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న, పంజా రవి బాబును ఉత్తమ సేవ అవార్డు వరించింది. విధినిర్వహణలో అందరి మన్ననలు పొందుతూ, క్షయ నివారణ కార్యక్రమంలో విశేష కృషి చేసిన రవిబాబుకు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కేంద్రంలో గల జిల్లా క్షయ నివారణ కార్యాలయంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి చేతుల మీదుగా ఈ అవార్డును అందజేసారు. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ భాను నాయక్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం కార్యక్రమంలో అవార్డు అందుకున్న రవిబాబును పలువురు అధికారులు, తణుకు యూనిట్ సిబ్బంది, స్థానిక ఎన్జీవో అసోసియేషన్ కమిటీ సభ్యులు ప్రశంసించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని తన పై అధికారుల సూచనలు, తోటి



సిబ్బంది ప్రోత్సాహంతో విధి నిర్వహణలో మరింత కృషి చేస్తానని తెలిపారు.

## తేతలి సొసైటీలో రూ. 4 కోట్లు కుంభకోణం

### ఆఖరిపైసా అందేవరకు డిపాజిట్దారులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే వెల్లడి

తణుకు, మార్చి 24 (ప్రభాత వార్త ) :గత పాలకులు చేసిన కుంభకోణంలో నష్టపోయిన డిపాజిట్ దారులను ఆదుకునే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. తణుకు మండలం తేతలి సొసైటీలో గత ప్రభుత్వ హయాంలో రూ. 4.64 కోట్లు కుంభకోణం చేసి నిధులను పక్కదోవ పట్టించారని వీటిలో రూ. 1.67 కోట్లు మేర డిపాజిట్ చేసిన బాధితులను దశలవారీగా ఆదుకుని వారికి తిరిగి చెల్లించే విధంగా చర్యలు చేపట్టామని చెప్పారు. సోమవారం తణుకు ఎమ్మెల్యే కార్యాలయంలో 8 మంది డిపాజిట్ దారులకు సుమారు రూ. 35.37 లక్షలు మేర చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ తేతలి సొసైటీలో 2017%-%18 సంవత్సర కాలంలో అప్పటి పాలవర్గం, కార్యదర్శి కలిసి డిపాజిట్లు మళ్లించారని ఆరోపించారు. పాలకవర్గం, అప్పటి సొసైటీ కార్యదర్శి రూ. 2.28 కోట్లు, అప్పటి ఛైర్మన్ 28.38 లక్షలు, జాయింట్ ఎకౌంట్ ద్వారా రూ. 2.12 కోట్లు కలిసి రూ. 4.64 కోట్లు మేర నిధులు మళ్లించగా డిపాజిట్ దారులకు సంబంధించి రూ. 1.67 కోట్లు నిధులను సొంత అవసరాలకు మళ్లించారని చెప్పారు. అప్పటి నుంచి డిపాజిట్ దారులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



నష్టపోయిన డిపాజిట్దారులను ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోలు ద్వారా వచ్చిన కమీషన్ రూ. 35.37 లక్షలను 8 మందికి అందజేసినట్లు చెప్పారు. ఇంకా రూ. 61 లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. అప్పట్లో పాలకవర్గాన్ని సైతం తప్పుదోవ పట్టించే విధంగా అప్పటి ఎమ్మెల్యే కారుమూరి వెంకటనాగేశ్వరరావు వ్యక్తిగత సిబ్బంది సైతం రుణాలు తీసుకుని చెల్లించలేదని విమర్శించారు. ఆనాడు కారుమూరి వెంకటనాగేశ్వరరావుతోపాటు ఆయన బలపర్చిన పాలకవర్గం చేసిన తప్పిదాలే ఇందుకు కారణమన్నారు. డిపాజిట్ దారులు నష్టపోయిన ఆఖరి పైసా చెల్లించేవరకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 26న కైకలూరు లో గ్రీవెన్స్ కార్యక్రమం



కైకలూరు మార్చి 24 (ప్రభాతవార్త): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈనెల 26వ తేదీన కైకలూరు పట్టణంలోని సీతారామ పంక్షన్ హాల్ నందు నియోజకవర్గ ప్రజల నుంచి అర్జీలు తీసుకోబడతాయని కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కైకలూరు సీతారామ ఫంక్షన్ హాల్ నందు 26వ తేదీ బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి గ్రీవెన్స్ స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం 05 గంటలకు నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించబడనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం కార్యకర్తల సమస్యలు, ఫిర్యాదుల స్వీకరణ, పార్టీ సంస్థాగత నిర్మాణం, అన్ని విభాగాలలో కార్యక్రమాలు బాగా చేసిన వారిని అభినందించడం వంటివి చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు అందరు పాల్గొంటారని నరసింహారావు తెలిపారు.

## క్షయ వ్యాధి లక్షణాలు గుర్తించాలి

**కొయ్యలగూడెం ప్రభాతవార్త 24:**

ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకొని బయ్యనగూడెం పి హెచ్ సి లో అవగాహనా కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా వైదాధికారి డా! వి సత్యనారాయణ మాట్లాడుతూ రెండు వారాలు మించి కఫం తో కూడిన దగ్గు, ఆకలి మంద గించడం, రోజూ సాయంత్రం పూట లో జ్వరం, ఆకాశమత్తుగా బరువు తగ్గటం వంటి లక్షణాలు టి బి వ్యాధి లక్షణాలు అని, అవి ఉన్న వారు తక్షణమే ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. టీబి వ్యాధి ని అశ్రద్ధ చేస్తే ఊపిరి తిత్తులు పాడియి పోతాయని, మరణానికి



దారితీస్తుందని తెలిపారు. టీబి వ్యాదికి ఉచితంగా మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి యల్ సుబ్రహ్మణ్యం, పిహెచ్ న్ శైలజ, సూపెర్వైసర్స్ చాన్ బాషా, మరియమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## అదనపు కట్నంకోసం వేధిస్తున్న భర్త మరో 8 మందిపై కేసు.

అత్తిలి – మార్చి 24 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం కొమ్మ ర ఉప్పరగూడెం కు చెందిన మడివల్లి సత్యశ్రీ కన్యను భర్త, అత్తా మామలు అదనపు కట్న కోసం వేధిస్తున్నారని ఆరోపణపై 9 మంది పై కేసు నమోదు చేసినట్లు అత్తిలి ఎస్ ఐ పి . ప్రేమరాజు తెలిపారు . ఆయన తెలిపిన వివరాల ప్రకారం నరసాపురం మండలం చిట్టవరం కు చెందిన మడివల్లి ఆదినారాయణ కు సత్యశ్రీ కన్యతో 2015 లో వివాహం అయిందని కట్నం తదితరాల క్రింద 9 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. వారికీ ఒక కుమార్తె కూడా ఉన్నట్లు తెలిపారు. 3 లక్షల అదనపు కట్నం ఇవ్వాలంటూ భర్త , అత్తా మామలు ఆడపడుచులు వేధించే వారని తెలిపారు. 4 నెలల క్రితం అదనపు కట్నం 4 లక్షలు తేవాలంటూ ఇంటినుండి గెంటివేసినట్లు తెలిపారు. భార్య సత్యశ్రీ కన్య ఇచ్చిన ఫిర్యాదుపై 9 మందిపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

